క్లుప్తంగా

తాండ్ర పాపారాయుడికి మంత్రి ధర్మాన నివాళి



తాండ్ర పాపారాయుడు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి ధర్మాన

పాలకోడేరు: శృంగవృక్షంలోని తాండ్ర పాపారాయుడు విగ్రహానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర పాపారాయుడు చేసిన సేవలను, త్యాగాలను మంత్రి గుర్తు చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కటిక శ్రీదేవి, తాండ్ర పాపారాయుడు యూత్ కమిటీ అధ్యక్షుడు గునుపూడి శ్రీనివాస్, వీరవాసరం ఏఎంసీ డైరెక్టర్ మతల కాశీ, నడింపల్లి బుజ్జి, వీరవల్లి లక్ష్మణరావు , వార్డు మెంబర్లు పాల్గొన్నారు

నేడు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

సాక్షి, భీమవరం: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శ్రీసాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఈనెల 25 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు మల్లినీడి తిరుమలరావు (బాబి) సోమవారం చెప్పారు. 25న గణపతిపూజ, బాబావారి హారతి, 26న అష్టోత్తర కలశాభిషేకం, గోక్షీరాభిషేకం, 27న అన్నాభిషేకం, అఖండ అన్నసమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధి పనుల ప్రారంభం



ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ చికిలే మంగతాయారు

వీరవాసరం: ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా సోమవారం వీరవాసరంలోని పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగపడే విధంగా అంచనాలు తయారుచేసి ఇవ్వాలని సూచించారు. ముందుగా కొబ్బరికాయను కొట్టి పనులను ప్రారంభించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాడేరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా త్రినాథ్



ప్రమాణ స్వీకారం చేస్తున్న కొట్టు త్రినాథ్

భీమవరం అర్బన్: తాడేరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా కొట్టు త్రినాథ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ ద్వారా రైతులు ఆర్థికంగా మేలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు కోమటి రాంబాబు, బుంగా ప్రహ్లాదుడు, కార్యదర్శి నందమూరి సుబ్బారావు పాల్గొన్నారు.

కు.ని శస్త్రచికిత్సలు

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్పలో కొప్పర్తి వీరాస్వామి పీహెచ్‌సీలో వైద్యాధికారి పి.సత్యనారాయణరాజు, కాళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి రమా మహేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం 9 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు. సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఏప్రిల్‌లో 24 మహిళలు, ఒక పురుషునికి శస్త్ర చికిత్సలు చేశామన్నారు.

రక్తదాన శిబిరం

ఉండి: వాండ్రంలో సంత్ నిరంకారి భవన్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సంత్‌నిరంకారి జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు పర్యవేక్షణలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రామభద్రిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది సంత్‌నిరంకారీ వలంటీర్లు రక్తదానం చేశారు. ప్రసాదరాజు, రామభద్రిరాజు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక మనిషి ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు. సంత్‌నిరంకారీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మతోన్మాద, ప్రైవేటీకరణ విధానాలు ప్రమాదకరం

సాక్షి, భీమవరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, ప్రైవేటీకరణ విధానాలు దేశానికి ఎంతో ప్రమాదకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ అన్నారు. పట్టణంలో సోమవారం బి.వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సీపీఎం రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమాలు, ఆందోళనల్లో అన్ని వర్గాలు పాల్గొనాలని కోరారు. జేఎన్వీ గోపాలన్, చింతకాయల బాబూరావు పాల్గొన్నారు.

పంచాయతీలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

- భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్‌లకు అవార్డుల అందజేత



దిరుసుమర్రు ప్రజాప్రతినిధులకు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులను సృష్టించుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ గంగా భవాని అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మిషన్ అంత్యోదయలోని 9 లక్ష్యాలలో ఉత్తమ గ్రామాలుగా నిలిచిన దిరుసుమర్రు (8), కొమరాడ (2), కోమటితిప్ప నార్త్ (2), నరసింహపురం (1), వెంప (5), నాగిడిపాలెం (4), జొన్నలగరువు (1) తుందుర్రు (1)గొల్లవానితిప్ప (2) గూట్లపాడు (1) అవార్డులకు ఎంపికవడంతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతులుగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు అవార్డులు ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగితేనే తద్వారా రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలలో గ్రామస్తులు అనేక అవసరాల కోసం మండలాఫీసులకు కాళ్లు అరిగేలా తిరిగేవారని, కానీ ప్రస్తుతం గ్రామాలలో సచివాలయాలు, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా 8 శాఖల ద్వారా సచివాలయ సిబ్బందిని నియమించి ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్‌ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే అందిస్తూ సీఎం వైఎస్ జగన్ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు చేయని విధంగా ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. గతంలో గ్రామాల నుంచి పట్టణాలకు ఉపాధికోసం వలసలు వెళ్లే వారని గ్రామాలలో పరిశ్రమలకు, వ్యాపారాలకు అన్ని సౌకర్యాలు ఉండటంతో వలసలు తగ్గుముఖం పట్టాయన్నారు. 8 లక్ష్యాలలో ఉత్తమ గ్రామంగా ఎంపిన దిరుసుమర్రు గ్రామాన్ని మిగిలిన గ్రామాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అవార్డులు పొందిన గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, ఎంపీడీవో రామచంద్ర ప్రభు, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్, రాట్నాల రామకృష్ణస్వామి, అల్లూరి శ్రీహరిరాజు, నాగిడి నారాయణస్వామి, ఒడుగు ముత్యాలరాజు, ఆరేటి పెద్దబ్బు, కేతా నాగమణి, తేలి జోషఫ్ రవికుమార్ పాల్గొన్నారు.

విస్సాకోడేరు పంచాయితీకి అవార్డు

పాలకోడేరు: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మిషన్ అంత్యోదయ జిల్లాస్థాయి అవార్డుకు విస్సాకోడేరు గ్రామపంచాయతీ ఎంపికైంది. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, కార్యదర్శి జార్జి ప్రసాద్ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై మెరుగైన చర్యలు తీసుకోవడం, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రశంసించడంపై అవార్డుకు ఎంపికైనట్లు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ తెలిపారు. ప్రజల సహకారంతో జిల్లాలలో మొదటి స్థాయి అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని సర్పంచ్ తెలిపారు.

గ్రామ సచివాలయాలతోనే సుపరిపాలన

ఆకివీడు: గ్రామ సచివాలయాలతోనే సుపరిపాలన ప్రజలకు అందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని అవార్డులు పొందిన పంచాయతీ సర్పంచ్‌లను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సత్కరించారు. సత్కార సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రజలకు చేరువలో పరిపాలన ఉండాలనే లక్ష్యంతో పరిపాలనా వికేంద్రీకరణతో సచివాలయాలను గ్రామ స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పల్లెలకు స్వేచ్ఛగా అందుతున్నాయని చెప్పారు. ఇన్‌ఛార్జి ఎంపీడీఓ ఎస్.ఎస్.శ్రీకర్ మాట్లాడుతూ మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. వివిధ విభాగాల్లో ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లకు ప్రశంసాపత్రాలను జెడ్పీటీసీ, ఎంపీడీఓలు అందజేశారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టమైంది

కాళ్ల: గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టమైందని కాళ్ల ఎంపీపీ పెన్మెత్స శిరీష అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం జాతీయ పంచాయతీరాజ్ పురస్కారాల్లో భాగంగా 9 విభాగాల్లో ఒక్కొక్క విభాగానికి మూడు పంచాయతీలను ఎంపిక చేసి 27 మండలస్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు అందజేశారు. ఈవోపీఆర్డీ భాస్కరరావు, ఏవో ప్రభాకరరావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిలో గ్రామాలు ముందడుగు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాలు అభివృద్ధిలో ముందడుగు వేశాయని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. సోమవారం ఉండి ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించిన పంచాయతీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యలో మండల స్థాయిలో వివిధ కేటగిరీల్లో ఉత్తమ పంచాయతీ అవార్డులను అధికారులు అందజేశారు. ఒక్కో అవార్డుకు మూడు పంచాయతీలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను అందజేశారు. వీటిల్లో యండగండికి మూడు ప్రథమ, ఒక ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి అవార్డులను అందుకుని ఉత్తమ పంచాయితీగా ఎంపిక కావడంతో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి అవార్డును అందుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలు సాధించిన అభివృద్ధికి ఈ అవార్డులు ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు. గోగులమండ చినకృష్ణమూర్తి, కొండవేటి సాంబశివరావు, కట్రెడ్డి బ్రహ్మానందం, ఎంపీటీసీలు చిగురుపాటి కృష్టాఫర్, రాయి రావులమ్మ, మున్నలూరి సువర్ణలక్ష్మీ, యువరాజు, కరణం త్రిమూర్తులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రశాంతి నుంచి అవార్డు అందుకుంటున్న సర్పంచ్ బొల్లా శ్రీనివాస్



ఆకివీడులో సర్పంచ్‌లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ యండగండి శ్రీను



సీసలి సర్పంచ్‌కు సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీపీ శిరీష



ఉండిలో ఐదు అవార్డులు అందుకుంటున్న యండగండి సర్పంచ్ చినకృష్ణమూర్తి

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసిన మావుళ్లమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు

సాక్షి, భీమవరం: భక్తులకు మెరుగైన సేవలందించేలా శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్తల మండలి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో ధర్మకర్తలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులకు పూర్తిస్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, ఈఓ యర్రంశెట్టి భద్రాజీ, ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల వెంకట రామారావు, చెల్లంకి నాగేషగిరి, మావూరి సుందర్రావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, కోయ వెంకటలక్ష్మి, గోపిశెట్టి విజయలక్ష్మి, నీలాపు విజయ నాగలక్ష్మి, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ పాల్గొన్నారు.

ఉండిలో కొనసాగుతున్న అమ్మవార్ల జాతర

ఉండి: ఉండి సంతమార్కెట్‌లో వేంచేసియున్న పోలేరమ్మ, మహంకాళమ్మ, వెంకమ్మ, పోతురాజుల జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవార్లను, స్వామివారిని సోమవారం భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 30 వరకు కొనసాగనున్న ఈ జాతర మహోత్సవాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్పందనలో 7 ఫిర్యాదులు

ఆకివీడు: స్పందనలో ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్ సోమవారం చెప్పారు. నాన్‌లేఅవుట్‌లో అక్రమ కట్టడాలు, అపార్టుమెంట్‌కు పైప్ కనెక్షన్లు ఏ విధంగా మంజూరు చేశారని, సిద్ధాపురం గ్రామంలోని కరకోడు గట్టులో మద్యం సేవించి బాటిల్స్ పగలకొట్టడం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని, ఈ–శ్రమ కార్డుల కోసం డబ్బు వసూలు చేస్తున్నారని తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష ఆదరణ



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి ఉండి నియోజకవర్గంలో విశేష స్పందన వస్తోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పెదమిరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో సుమారు 60 వేల ఇళ్లకు కార్యకర్తలు వెళ్లినట్లు చెప్పారు. ఈ నెల 29వ తేదీ వరకు ఈ కార్యక్రమం పొడిగించడం వల్ల మిగిలిన 30 వేల ఇళ్లు కూడా సందర్శించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి విశేషమైన ప్రజాదరణ వచ్చిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలందరూ ఆకర్షితులయ్యారన్నారు. కాబట్టే ఏ ఇంటి వెళ్లినా స్వచ్ఛందంగా స్టిక్కర్లు అంటించుకునేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా భవిష్యత్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే నియోజవర్గంలో పార్టీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు చురుగ్గా పనిచేస్తున్నారని అభినందించారు. మరొకసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజాబలం సీఎం వైఎస్ జగన్‌కే ఉందని, ప్రజలంతా అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. నియోజవర్గంలో పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆకివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమవతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, ఉండి ఎంపీపీ ఇందుకూరి హరిబాబు, జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరావు, పెన్మెత్స విశ్వనాథరాజు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు మేకా పార్వతి, అనిత, గులిపల్లి అచ్చారావు, మండల కన్వీనర్లు గణేశ్న రాంబాబు, పెన్మెత్స ఆంజనేయరాజు, గుండుగొలను ధనరాజు, కటిక శ్రీదేవి, సొసైటీల అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, సుంకర భోగేశ్వరరావు, కొత్తపల్లి విశ్వనాథరాజు, పేరిచర్ల సూర్యనారాయణ రాజు, నాయకులు సాగిరాజు హరివర్మ, కటారి కేశవరావు, కరిమెరక రామచంద్రరావు, వీరమల్లు బోసు, మన్నే నాగరాజు, షేక్ హుస్సేన్, గుండా సుందర రామమూర్తినాయుడు పాల్గొన్నారు.

నాడు–నేడు పనులు వేగిరపర్చండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీ శ్యామ్‌సుందర్

సాక్షి, భీమవరం: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు–నేడు పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయడానికి కృషి చేయాలని ఏపీసీ శ్యామ్‌సుందర్, డీఈఈ బీహెచ్ శక్తీశ్వర్వరావు అన్నారు. భీమవరంలోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారి కేవీ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాలల్లోని అభివృద్ధి పనులపై కలెక్టర్ పి ప్రశాంతి ప్రత్యేక దృష్టి పెట్టినందున కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి వేగంగా పూర్తిచేయడానికి కృషిచేయాలన్నారు. ఈసమావేశానికి జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు.

పలుచోట్ల చలివేంద్రాల ప్రారంభం

వీరవాసరం/సాక్షి, భీమవరం/కాళ్ల/ పాలకోడేరు: వీరవాసరం మండలం చింతలకోటి గరువు గ్రామంలో శ్రీఉమాసమేత చంద్రశేఖర్ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా కోటేశ్వరరావు ప్రారంభించారు. సర్పంచ్ దాసరి మహాలక్ష్మి, దాసరి మాణిక్యాలరావు, పోలిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చలింద్రాన్ని సీఐ అడబాల శ్రీను ప్రారంభించారు. అల్లు శ్రీనివాస్ గత ఎనిమిదేళ్లుగా ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గమని రవిపవన్ కుమార్, ఎ.చంటి, చంద్రమౌళి, నందిపాటి రామకృష్ణ పాల్గొన్నారు. కాళ్ల మండలం మలవానితిప్పలో మజ్జిగ చలివేంద్రాన్ని సర్పంచ్ సాగిరాజు సుబ్బరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంతెన వెంకటరాజు, మాజీ ఎంపీటీసీ వేగేశ్న ప్రసాద్‌రాజు, ఎంపీటీసీ గొట్టుముక్కల బలరామకృష్ణంరాజు, ఉప సర్పంచ్ కలిదిండి సత్తిరాజు పాల్గొన్నారు. పాలకోడేరు మండలం గొరగనమూడిలో పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ గొట్టుముక్కల శివాజీరాజు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమిజాల పోలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం కావాలి



భీమవరంలో న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి శ్రీసత్యాదేవి

సాక్షి, భీమవరం: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి కోరారు. మే 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సోమవారం న్యాయవాదులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్, చెక్ బౌన్స్, మనోవర్తి, కుటుంబ తగాదాల వంటి కేసుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉభయ పక్షాల కక్షిదారులను సమన్వయపర్చి తక్కువ సమయంలో సమన్యాయం అందించేలా ముందస్తు లోక్ అదాలత్‌లను ఉపయోగించుకునే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్‌కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ రమణారావు, పి.రమేశ్‌బాబు, సీనియర్ న్యాయవాదులు ఎ.వెంకటేశ్వరరాజు, కేవీ రమేష్, విజయ్ కుమార్, ఉమారాణి పాల్గొన్నారు.

కోళ్లపర్రులో ఇంటింటా జగనన్న స్టిక్కర్



కోళ్లపర్రులో ఇంటింటికీ వెళ్లి బ్రోచర్ ఇస్తున్న పిల్లి షద్రక్, పాశం నర్సింహం

ఆకివీడు: కాపు నేస్తం, చేయూత, ఆసరా, పింఛన్, రైతు భరోసా వంటి పథకాలు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మహిళలు చెబుతున్నట్లు మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు పిల్లి షద్రక్ చెప్పారు. కోళ్లపర్రులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాల అందుతున్న తీరును ప్రజలను అడిగి షద్రక్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో తాము ఆర్థికంగా నిలబడుగుతున్నామని పలువురు పేద కుటుంబాల వారు చెబుతున్నారన్నారు. గ్రామంలో ఇళ్ల స్థల సమస్యను డీసీసీబీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లామని గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పాశం నర్సింహారావు చెప్పారు. త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషిచేసి పేదలకు స్థల కేటాయింపులు చేయిస్తానని పీవీఎల్ చెప్పినట్లు ఆయన లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో అర్హులందరికీ పింఛన్లు వస్తున్నాయని, ఇంకా అర్హత ఉన్నా పింఛను అందని వాళ్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో నాయకులు, గృహసారథులు తాటిపర్తి ఏసు, చక్రపాణి, కేశిరెడ్డి వాసు పాల్గొన్నారు.

మహిళా సమ్మాన్ సర్టిఫికెట్ల పంపిణీ



భీమవరంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ బాలసుబ్రహ్మణ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమవరం శాఖ సీనియర్ సూపరింటెండెంట్ పి.బాలసుబ్రహ్మణ్యం కోరారు. పథకంలో చేరిన మహిళలకు సర్టిఫికెట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమ్మాన్ సేవింగ్ ఖాతాల ద్వారా డిపాజిట్‌లపై అధిక వడ్డీ చెల్లిస్తారన్నారు. బాలికలు సైతం ఈ పథకంలో చేర్పవచ్చన్నారు. ఈ ఖాతాను కనిష్టంగా రూ.1000తో ప్రారంభించి గరిష్టంగా రూ.2 లక్షల వరకు జమ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో 7.51 శాతం చొప్పున వడ్డీని ప్రతి మూడు నెలలకు లెక్కించడం ద్వారా 9.1 శాతం వడ్డి వరకు పొందవచ్చన్నారు. జమ చేసిన మొత్తంలో ఒక ఏడాది తర్వాత అవసరమైతే 40.1 శాతం వరకు పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చన్నారు. 6 నెలల తర్వాత అవసరం అయితే 5.51 శాతం వడ్డీతో ఖాతాను రద్దు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. పోస్టల్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌తో నిస్వార్థ సేవలు

ఆకివీడు: సోషల్ ఆడిట్ ద్వారా విద్యార్థులకు నిస్వార్థ సేవలు అందుతాయని ఏపీసీ పీ.శ్యామ్ సుందర్ అన్నారు. మండలంలోని హెచ్‌ఎంలకు ఒక రోజు శిక్షణ లో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న విద్యా పథకాలు ప్రతి విద్యార్థికీ అందేలా హెచ్‌ఎంలు కృషి చేయాలన్నారు. సామాజిక తనిఖీపై సర్వేను ప్రత్యేక యాప్‌లో పొందుపరచాలని సూచించారు. ఎంఈఓ ఏ.రవీంద్ర అధ్యక్షత వహించగా, రిసోర్స్‌పర్సన్ బొబ్బిలి స్వామి పాల్గొన్నారు.

